रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. ११.००
Price Rs. 11.00
మూల్యము : రూ. 11.00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ
भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | सोमवार | ३ डिसंबर, २०१८/०८ | कात्तिक | खंण्ड २५ |
| No.1 | New Delhi | Manday | 3 December, 2018/08 | Karthika | Vol. 25 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 3 డిశంబర్, 2018/08 | కార్తీక | సంపుటము 25 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 30th October, 2018/Chaitra, 1940 Vilambi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Government Securities Act, 2006 [Act No.38 of 2006], (2) The Maintenance and Welfare of Parents and Senior Citizens Act, 2007 [Act No.56 of 2007], (3) The Foreign Contribution (Regulation) Act, 2010 (Act No.42 of 2010) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) ప్రభుత్వ ప్రతిభూతుల చట్టము, 2006 (2006లోని 38వ చట్టము), (2) తల్లిదండ్రుల మరియు వయోవృద్ధ పౌరుల భరణ పోషణ మరియు సంక్షేమ చట్టము, 2007 (2007లోని 56వ చట్టము), (3) విదేశీ అంశదాయముల (క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 42వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ప్రభుత్వ ప్రతిభూతుల చట్టము, 2006

(2006లోని 38వ చట్టము)

[30 ఆగస్టు, 2006]

**ప్రతిభూతులు మరియు భారతీయ రిజర్వు బ్యాంకుచే వాటి నిర్వహణకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకును మరియు సవరించుటకును మరియు దానికి సంబంధించిన లేక ఆనుషంగికమైన విషయములను గూర్చిన చట్టము.**

ప్రతిభూతులు మరియు భారతీయ రిజర్వు బ్యాంకుచే ప్రభుత్వ ప్రతిభూతుల మరియు వాటి నిర్వహణకైన శాసనమును ఏకీకరించుట మరియు సవరించుట ఉపయుక్తమై నందుననూ; మరియు

సంవిధానపు 249 మరియు 250 అనుచ్ఛేదములలో నిబంధించబడినట్లు తప్ప పైన పేర్కొనిన ఏవేని విషయములకు సంబంధించి రాజ్యముల కొరకు శాసనములు చేయుటకు పార్లమెంటుకు అధికారము లేనందుననూ; మరియు

సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1)ను పురస్కరించుకొని జమ్ము మరియు కాశ్మీరు రాజ్యపు శాసనమండలి మినహా, అన్ని రాజ్యముల శాసనసభల ఉభయసభలచే ఆమోదించబడిన తీర్మానములపై పైన పేర్కొనిన విషయములు ఆయా రాజ్యములలో ప్రభావము కలిగి ఉండునట్లుగా పార్లమెంటు శాసనము ద్వారా క్రమబద్ధీకరించ వలసియున్నందుననూ;

భారత గణ రాజ్యపు యాబది ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము, వర్తింపు మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును ప్రభుత్వ ప్రతిభూతుల చట్టము, 2006 అని పేర్కొనవచ్చును.

(2) ఈ చట్టము కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వముచే ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము లేదా అటు తరువాత రూపొందించబడిన మరియు జారీ చేయబడిన ప్రభుత్వ ప్రతిభూతులకు వర్తించును

(3) ఇది, మొదటసారిగా జమ్ము మరియు కాశ్మీరు రాజ్యము మినహా, అన్ని రాజ్యములకు మరియు సంఘ రాజ్య క్షేత్రములన్నింటికిని వర్తించును మరియు సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద ఆ విషయములో తీర్మానము ఆమోదించుట ద్వారా ఈ చట్టమును జమ్ము మరియు కాశ్మీరు రాజ్యమునకు కూడా వర్తింపజేయవలెను.

(4) ఇది, జమ్ము మరియు కాశ్మీరు రాజ్యము మినహా అన్ని రాజ్యములలోను మరియు సంఘ రాజ్య క్షేత్రములలోను, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజ పత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన * మరియు సంవిధానపు 252వ అనుచ్ఛేదము యొక్క ఖండము (1) క్రింద దానిని అవలంబించు జమ్ము మరియు కాశ్మీరు రాజ్యములో అట్టి అవలంబించిన తేదీన అమలులోనికి వచ్చును; మరియు ఏదేని రాజ్యము లేదా సంఘ రాజ్య క్షేత్రమునకు సంబంధించి ఈ చట్టపు ప్రారంభమునకై ఇందులో ఏదేని నిర్దేశము ఉన్న యెడల అట్టి రాజ్యము లేదా సంఘ రాజ్య క్షేత్రములో ఆ తేదీన అమలులోకి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

1934లోని 2వది

(ఎ) "ఏజెంటు" అనగా భారతీయ రిజర్వు బ్యాంకు చట్టము, 1934 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఇ)లోని భావము క్రిందికి వచ్చు అనుసూచిత బ్యాంకు లేదా ఆ విధముగా నిర్దిష్టపరచబడిన ఎవరేని ఇతర వ్యక్తి అని అర్థము;

1934లోని 2వది

(బి) "బ్యాంకు" అనగా భారతీయ రిజర్వు బ్యాంకు చట్టము, 1934 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారతీయ రిజర్వు బ్యాంకు అని అర్థము;

(సి) "బాండు ఆవర్జా ఖాతా" అనగా బ్యాంకు లేదా ఏజెంటు వద్ద ఖాతాదారు జమలో కార్యరూపము దాల్చిని ప్రరూపములో ఉన్న ప్రభుత్వ ప్రతిభూతుల ఖాతా అని అర్థము;

(డి) "సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా" అనగా ఏజెంటు యొక్క సంఘటికుల తరఫున ఏజెంటుచే బ్యాంకులో ప్రారంభించబడి మరియు నిర్వహించబడిన అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా అని అర్థము;

(ఇ) ఏదేని ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించి "ప్రభుత్వము" అనగా ప్రతిభూతిని జారీచేయు కేంద్ర లేదా రాజ్య ప్రభుత్వము అని అర్థము;

(ఎఫ్) "ప్రభుత్వ ప్రతిభూతి" అనగా పబ్లిక్ ఋణమును సేకరించుటకు లేదా ప్రభుత్వముచే అధికారిక రాజపత్రములో అధిసూచింపబడు ఏదేని ఇతర ప్రయోజనము కొరకు మరియు 3వ పరిచ్ఛేదములో పేర్కొనిన ప్రరూపములలో ఏదేని ఒక దానిని కలిగియుండి ప్రభుత్వముచే రూపొందించబడి మరియు జారీచేయబడిన ప్రతిభూతి అని అర్థము;

(జి) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన వినియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

---

* 1.12.2007, ఎస్.ఓ.నెం.2020(ఈ) తేదీ 30.11.2007 ద్వారా

(హెచ్) "ప్రామిసరీ నోటు" అను పదబంధములో ఖజానా వినిమయపత్రము చేరియుండును;

(ఐ) "నిర్దిష్టపరచబడిన" అనగా అధికారిక రాజపత్రములో బ్యాంకు ద్వారా నిర్దిష్టపరచబడిన అని అర్థము;

ప్రభుత్వ ప్రతిభూతుల ప్రరూపములు.

3. ప్రభుత్వ ప్రతిభూతి, నిర్దిష్టపరచబడునట్టి నిబంధనలు మరియు షరతులకు అధ్యదీనమై, విహితపరచబడునట్టి ప్రరూపములలోను లేదా ఈ క్రింది వాటిలో ఏదైన ఒక ప్రరూపములోనూ వుండవచ్చును, అవేవనగా,-

(i) కొంత మంది వ్యక్తులకు లేదా వారి ఉత్తర్వులపై చెల్లించవలసి యున్న ప్రభుత్వ ప్రామిసరీ నోటు; లేదా

(ii) వాహకునికి చెల్లించవలసియున్న వాహక బాండ్; లేదా

(iii) స్టాకు; లేదా

(iv) బాండ్ ఆవర్జా ఖాతాలోని బాండ్.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, "స్టాకు" అనగా,-

(i) బ్యాంకు ఖాతా పుస్తకములలో రిజిస్టరు అయి వుండి వాటికొరకు స్టాకు ప్రమాణ పత్రము జారీచేయబడిన; లేదా

(ii) బ్యాంకు ఖాతా పుస్తకములలోని సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా నిర్వహణతో సహా అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాలోనున్న ఖాతాదారుని జమ యందుండిన

మరియు బ్యాంకు ఖాతా పుస్తకములలో రిజిస్ట్రీకరణ ద్వారా అంతరణ చేయదగిన ప్రభుత్వ ప్రతిభూతి అని అర్థము.

అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా.

4.(1) నిర్దిష్టపరచబడునట్టి షరతులు మరియు నిర్బంధనలకు అధ్యదీనమై మరియు విహితపరచబడునట్టి ప్రరూపములోనూ, అట్టి రుసుమును చెల్లించిన మీదటను సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా, బాండు ఆవర్జా ఖాతాతోపాటుగా బ్యాంకుచే ప్రారంభించబడి మరియు నిర్వహించబడు అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా.

1988లోని 45వది.

(2) బినామీ లావాదేవీల (నిషేధ) చట్టము, 1988లోనూ లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములోనూ ఏమున్నప్పటికినీ, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సంఘటితుడు సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాలోని ఖాతాదారుని తరఫున ప్రభుత్వ ప్రతిభూతులు నిర్వహించబడుచున్న యెడల, అట్టి ఖాతాదారుడు, ప్రతిభుతుల నిర్వహణను కలిగియున్నట్టి ఖాతాదారునిగా భావింపబడును:

అయితే, ప్రభుత్వ ప్రతిభూతి యొక్క లాభాదాయమును పొందు యజమానియైన సంఘటితుడు, ఖాతాదారు నుండి అన్ని లాభములను క్లెయిమ్ చేయుటకు హక్కుకలిగి యుండును మరియు సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాలో నిర్వహించబడు ప్రభుత్వ ప్రతిభూతులకు సంబంధించిన బాధ్యతలన్నింటికి గురియగును.

(3) సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాదారు, నిర్దిష్టపరచబడునట్టి రికార్డులను నిర్వహించవలెను మరియు అట్టి సంఘటికుల హితములను సంరక్షించేందుకు అట్టి ప్రక్రియను అవలంభించవలెను.

ప్రభుత్వ ప్రతిభూతుల అంతరణ.

5.(1) ప్రతిభూతికైన పూర్తి హక్కు మూలము తాత్పర్యమివ్వబడని యెడల ఎటువంటి ప్రభుత్వ ప్రతిభూతి అంతరణ శాసనమాన్యత కలిగివుండదు.

(2) విహితపరచబడునట్టి ప్రరూపములోనూ మరియు అట్టి రీతిలోనూ ప్రభుత్వ ప్రతిభూతుల అంతరణ జరుగవలెను.

(3) ఒక వ్యక్తి ఏదేని కారణము వలన వ్రాతమూలకముగా చెప్పలేని కారణముగా అతను కోరిన యెడల ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించిన ఏదేని దస్తావేజు లేదా ప్రభుత్వము జారీచేయునట్టి ప్రామిసరీ నోటుపై ఏదేని పృష్ఠాంకనమును విహితపరచబడునట్టి రీతిలో అతని తరఫున నెరవేర్చవలెను.

(4) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియూ, ఈ చట్టము క్రింద బ్యాంకుచే చేయబడిన ఏదేని ఉత్తర్వు లేదా బ్యాంకుపై న్యాయస్థానముచే చేయబడిన ఏదేని ఉత్తర్వు పై ప్రభావము కలిగియుండదు.

పబ్లికు కార్యాలయముల నిర్వాహకులచే ప్రభుత్వ ప్రతిభూతులను కలిగివుండుట.

6.(1) ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ ఉప-పరిచ్ఛేదము ఏదేని పబ్లిక్ కార్యాలయమునకు వర్తించునని ప్రఖ్యానించిన సందర్భములో, ప్రభుత్వ ప్రతిభూతి ఆ కార్యాలయము యొక్క పేరుమీద నిర్వహించబడవచ్చును.

(2) ఆ విధముగా ప్రభుత్వ ప్రతిభూతిని నిర్వహించినపుడు అది ఎటువంటి లేదా తదుపరి పృష్ఠాంకన లేదా అంతరణ పత్రం లేకుండానే కార్యాలయ ప్రతి నిర్వాహకుని నుండి ఉత్తరాధికారియైన కార్యాలయ నిర్వాహకుడు దాని కార్యాలయము యొక్క బాధ్యతను తీసుకొనిన తేదీన మరియు అప్పటి నుండి అతనికి అంతరణ జరిగినట్లుగా భావించబడవలెను.

(3) కార్యాలయ నిర్వాహకుడు ఆ విధముగా ప్రభుత్వ ప్రతిభూతిని నిర్వహించు కార్యాలయములోని ఆతని ఉత్తరదాయి కాని పక్షకారుకు అంతరణ చేసినపుడు, కార్యాలయ నిర్వాహకుని సంతకముతోను మరియు 5వ పరిచ్ఛేదములో నిబంధించబడిన రీతిలో కార్యాలయము పేరున అంతరణ చేయబడవలసియుండును.

(4) ఏ కారణము చేతనైననూ కార్యాలయ నిర్వాహకుడు పదిహేను దినములకు మించి తాత్కాలికముగా కార్యాలయమునకు హాజరుకానప్పుడు, ఆయన అట్టి హాజరులో లేని కాలావధిలో ప్రభుత్వ ప్రతిభూతుల అంతరణల కొరకు ఆ కార్యాలయపు బాధ్యత వహించునట్టి ఇతర వ్యక్తికి వ్రాతమూలకముగా ప్రాధికారమునీయవచ్చును.

(5) ఒకేఒక నిర్వాహకుడు వున్న కార్యాలయమునకు వలెనే ఇద్దరు లేక అంతకెక్కువ సమిష్టి నిర్వాహకులు వున్న కార్యాలయమునకు కూడా ఈ పరిచ్ఛేదము వర్తించును.

ప్రభుత్వ ప్రతిభూతిని కలిగిన ఏకైక లేదా సమిష్టి నిర్వాహకులు మరణించిన సందర్భములో దానికి హక్కు మూలమును గుర్తించుట. 1925లోని 39వది.

7.(1) ఉప-పరిచ్ఛేదము (2) మరియు (3)లలోని నిబంధనలకు అధ్యధీనమై ప్రభుత్వ ప్రతిభూతిని కలిగియుండి నామనిర్దేశము అమలులో లేని ఏకైక నిర్వాహకుడు లేదా సమిష్టి నిర్వాహకులందరూ మరణించినచో, మరణించిన ఏకైక నిర్వాహకుని లేదా సందర్భా నుసారముగా సమిష్టి నిర్వాహకులందరి యొక్క నిర్వాహణకర్తలు లేదా పరిపాలకులు లేదా భారతీయ వారసత్వ చట్టము, 1925 యొక్క Xవ భాగము క్రింద జారీచేయబడిన వారసత్వ ధృవపత్రము కలిగిఉన్న వ్యక్తి మాత్రమే ప్రభుత్వ ప్రతిభూతికి ఏదేని హక్కుమూలము కలిగి వున్నట్లు బ్యాంకుచే గుర్తించబడినవాడై ఉండును.

(2) ప్రభుత్వ ప్రతిభూతికి హక్కుమూలం కల్గిన ఒక వ్యక్తిని ప్రఖ్యానము చేయుటకు సమర్ధ న్యాయస్థానముచే పాస్ చేసిన డిక్రీ, ఉత్తర్వు లేదా ఆదేశము చేసిన లేదా ప్రతిభూతిని స్వాధీనము చేసుకొనుటకు ఒక రిసీవరును నియమించుట లేదా జారీచేయ బడిన ధృవపత్రము ఆధారంగా లేదా ప్రభుత్వ ప్రతిభూతిని పొందు హక్కుమూలము కలిగిన వ్యక్తిపై ఏదేని పరినియమము క్రింద ప్రాధికారము పొందిన ఎవరేని ఇతర అధికారి జారీచేసిన ఉత్తర్వు లేదా విహితపరచబడునట్టి ఇతర దస్తావేజు ఆధారంగా బ్యాంకు ఎవరేని వ్యక్తిని గుర్తించుటకు ఈ పరిచ్ఛేదములోని దేదియు ప్రతిబంధకము కాదు.

(3) ఈ పరిచ్ఛేదములోని లేదా ప్రస్తుతం అమలునందున్న ఏదేని ఇతర శాసన ములో ఏమిఉన్నప్పటికిని మరణించిన ఏకైక నిర్వాహకుడు లేదా సందర్భానుసారముగా సమిష్టి నిర్వాహకులు కలిగిఉన్న చెల్లించవలసియున్న ప్రభుత్వ ప్రతిభూతి విలువ ఒక లక్ష రూపాయలు లేదా కేంద్ర ప్రభుత్వము ఆయాసమయములందు అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా విశదీకరించినట్టి ఒక కోటి రూపాయలకు మించని సందర్భంలో, విహిత పరచబడునట్టి రీతిలో మరియు అట్టి షరతులకు అధ్యధీనమై, సదరు మరణించిన ఏకైక నిర్వాహకుడు లేదా మరణించిన సమిష్టి నిర్వాహకుల హక్కుమూలం కలిగి ఉన్నట్లుగా ప్రభుత్వ ప్రతిభూతికి బ్యాంకు ఒక వ్యక్తిని గుర్తించవచ్చును.

సమిష్టి నిర్వాహకుల యొక్క జీవించియున్న వారి లేదా అవేకమంది గ్రహీతల హక్కు. 1872లోని 9వది

8. భారతీయ కాంట్రాక్టు చట్టము, 1872 యొక్క 45వ పరిచ్ఛేదములో ఏమున్నప్పటికినీ మరియు 7వ మరియు 10వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై,-

(ఎ) ఇద్దరు లేదా అంతకెక్కువ మంది వ్యక్తులు సమిష్టిగా ప్రభుత్వ ప్రతిభూతిని కలిగి వున్నప్పుడు మరియు వారిద్దరిలో ఎవరేని లేదా వారందరు మరణించిపుడు, ప్రభుత్వ ప్రతిభూతి హక్కు మూలము ఆ వ్యక్తుల యొక్క జీవించియున్న వ్యక్తి లేక జీవించియున్న వ్యక్తులందు నిహితమై ఉండును; మరియు

(బి) ఇద్దరు లేక అంతకెక్కువ మంది వ్యక్తులకు ప్రభుత్వ ప్రతిభూతి చెల్లించబడ వలసినపుడు మరియు వారిద్దరిలో ఒకరు లేదా వారిలో ఎవరేని విడివిడిగా మరణించినపుడు ప్రభుత్వ ప్రతిభూతిని ఆ వ్యక్తుల యొక్క జీవించి ఉన్న వ్యక్తి లేదా జీవించి ఉన్న వ్యక్తులకు లేదా మరణించిన వ్యక్తి యొక్క ప్రతినిధికి లేదా వారిలోని ఎవరేని ఒకరికి చెల్లించవలసి వుండును:

అయితే, ప్రభుత్వ ప్రతిభూతిని కలిగియున్న మరణించిన సమిష్టి నిర్వాహకుడు లేదా మరణించిన నిర్వాహకుల ఎవరేని ప్రతినిధి లేదా ప్రభుత్వ ప్రతిభూతిని కలిగియుండి జీవించియున్న సమిష్టి నిర్వాహకుడు లేదా సందర్భానుసారము జీవించియున్న సమిష్టి నిర్వాహకులలో ఈ పరిచ్ఛేదము వర్తించు జీవించియున్న వ్యక్తి లేదా జీవించియున్న వ్యక్తులు లేదా ప్రతినిధులు ఏదేని ప్రభుత్వ ప్రతిభూతి విషయములో చేయు ఏదేని క్లెయిమునకు ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు ప్రభావము చూపదు.

1956లోని 1వది
1912లోని 2వది

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, కంపెనీల చట్టము, 1956 లేదా సహకార సంఘముల చట్టము, 1912 లేదా వైయక్తిక అసోసియేషనుగా నిగమిత మొనర్చబడుటకు సంబంధించి తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనముల క్రింద నిగమితమొనర్చబడిన లేదా నిగమితమొనర్చ బడినట్లుగా భావించబడు నికాయము, విఘటన మొనర్చబడినపుడు అవి ముగిసినట్లుగా భావించబడవలెను.

ప్రభుత్వ ప్రతిభూతి నిర్వాహకులచే నామనిర్దేశము.

9.(1) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలు మినహా పరిచ్ఛేదములు 7వ మరియు 8వ లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ,-

(ఎ) ప్రామిసరీ నోటు లేదా వాహక బాండు ప్రరూపములో కాక ఏదేని ఇతర విధముగా ప్రభుత్వ ప్రతిభూతిని ఒక వ్యక్తి తన పేరున లేదా ఎవరేని ఇతర సమిష్టి వ్యక్తుల పేరు లేదా సందర్భానుసారము పేరుల మీద ప్రభుత్వ ప్రతిభూతి యొక్క ఏకైక నిర్వాహకుడు లేదా అందరి సమిష్టి నిర్వాహకులు

కలిసి విహితపరచబడునట్టి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అట్టి ప్రరూపము మరియు అట్టి రీతిలో నామనిర్దేశము చేయవచ్చును. అట్టి వారు ఏకైక నిర్వాహకుడు లేదా సందర్భానుసారము సమిష్టి నిర్వాహకులందరి మరణము సందర్భములో మిగతా వ్యక్తులందరినీ మినహాయించి ఇతర విధముగా విహితపరచబడిన రీతిలో నామనిర్దేశము మార్పుచేయబడిన లేదా రద్దు చేయబడిననే తప్ప, ఆ ప్రభుత్వ ప్రతిభూతి విషయములో చెల్లింపును పొందుటకు హక్కుకలిగి వుండును.

(బి) ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించి ఇద్దరు లేదా అంతకెక్కువ మంది నామనిర్దేశితుల తరఫున నామనిర్దేశము చేయబడినపుడు వారిద్దరిలో ఒకరు లేదా వారిలో ఎవరేని మరణించిన యెడల, జీవించియున్న నామనిర్దేశితుడు లేదా సందర్భానుసారము నామనిర్దేశితులు ప్రభుత్వ ప్రతిభూతికి మరియు దాని చెల్లింపునకు హక్కు కలిగి వుందురు.

(సి) నామనిర్దేశితుడు మైనరు అయినపుడు ప్రభుత్వ ప్రతిభూతి యొక్క ఏకైక నిర్వాహకుడు లేదా సందర్భానుసారము సమిష్టి నిర్వాహకులందరూ ప్రభుత్వ ప్రతిభూతి యొక్క అట్టి నిర్వాహకుడు లేదా సమిష్టి నిర్వాహకులు మరణించినపుడు ఆ నామనిర్దేశితుని మైనరుగా వున్న కాలములో సదరు ప్రతిభూతిని నిహితము చేయబడినట్లుగా భావించుటకు ఎవరేని వ్యక్తిని విహితపరచబడిన రీతిలో నియమించుటకు శాసన సమ్మతమై వుండును.

(డి) ఏకైక నిర్వాహకుడు లేదా సమిష్టి నిర్వాహకులు కలిగివున్న ప్రభుత్వ ప్రతిభూతికి నామనిర్దేశితుడు లేదా సందర్భానుసారము నామనిర్దేశితుల హక్కును మరియు క్లెయిమును గుర్తించుటకు మరియు ప్రభుత్వము లేదా బ్యాంకుచే నామనిర్దేశితునికి లేదా నామనిర్దేశితులకు ఏదేని చెల్లింపు చేయబడిన సందర్భములో సదరు ప్రభుత్వ ప్రతిభూతి విషయములో ప్రభుత్వము లేదా బ్యాంకు తమ దాయిత్వము నుండి పూర్తిగా ఉన్మోచన చేయుటకు మరియు విముక్తునిగా చేయుటకు ఏర్పాటు చేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏదేని నామనిర్దేశము లేదా నియామకము, నామనిర్దేశితుడు ముందుగానే మరణించిన యెడల లేదా ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది నామనిర్దేశితులు వున్న సందర్భములో ఒకవేళ నామనిర్దేశితులందరూ ముందుగా మరణించిన యెడల అట్లు చేయబడినట్టి నామనిర్దేశము ప్రభావశూన్యమగును.

(3) ప్రభుత్వ ప్రతిభూతిపై తత్సమయమునకు బకాయి వున్న ఏదేని మొత్తమును ఇద్దరు లేక అంతకెక్కువ నామనిర్దేశితులకు చెల్లించబడవలసి వున్నప్పుడు మరియు వారిద్దరిలో ఒకరు లేదా వారిలో ఎవరైనను మరణించినపుడు సదరు ప్రభుత్వ ప్రతిభూతి యొక్క హక్కు మూలము ఆ నామనిర్దేశితులలో జీవించియున్న వ్యక్తి లేదా వ్యక్తులందు నిహితమగును మరియు తదనుసారముగా తత్సమయమున బకాయి ఉన్న మొత్తమును చెల్లించవలెను.

(4) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)ననుసరించి ప్రభుత్వ ప్రతిభూతి అంతరణ చేయబడినపుడు అంతకు పూర్వమే చేసిన నామనిర్దేశము దానంతట అదే రద్దగును:

అయితే, ఏదేని ప్రయోజనము కొరకు ప్రభుత్వ ప్రతిభూతి గిర్వీనైననూ లేదా సెక్యూరిటీ రూపములోనైననూ ఒక వ్యక్తి స్వాధీనములో వున్నప్పుడు, అట్టి స్వాధీనము నామనిర్దేశముపై రద్దు ప్రభావమును కలిగించదు. అయితే, సదరు ప్రతిభూతిని కలిగియున్న వ్యక్తికిగల హక్కుకు లోబడి నామనిర్దేశితుని యొక్క హక్కు వుండును.

(5) బ్యాంకు సిఫారసు మేరకు ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అందులో నిర్దిష్టపరచబడునట్టి విధముగా ఏదేని ప్రభుత్వ ప్రతిభూతికిగల నామనిర్దేశపు సౌకర్యమును పొడిగించవచ్చును.

(6) ప్రభుత్వ ప్రతిభూతిపై ఏ వ్యక్తి యొక్క హక్కు మరియు హక్కు మూలం ప్రభుత్వం లేదా బ్యాంకుచే గుర్తించబడెనో లేదా ప్రభుత్వ ప్రతిభూతి పై చెల్లించవలసిన మొత్తాన్ని ఎవరికి ప్రభుత్వము లేదా బ్యాంకుచే ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చెల్లింపులు చేయబడునో అట్టి ఎవరేని వ్యక్తి కలిగియున్న హక్కు లేదా క్లెయిముపై ఉప-పరిచ్ఛేదము (1) లో నున్నదేదియు ప్రభావము కలిగిఉండదు.

(7) ప్రభుత్వ ప్రతిభూతిని కలిగిఉన్న లేదా దాని యొక్క నామనిర్దేశితులు కలిగివున్న వ్యక్తి లేదా వ్యక్తులు కాకుండా ఎవరేని వ్యక్తి ఏదేని క్లెయిము విషయములో ఎట్టి నోటీసును బ్యాంకు ద్వారా లేదా ప్రభుత్వము ద్వారా స్వీకరించదగియుండదు. అంతేకాక, బ్యాంకు లేదా ప్రభుత్వము తరఫున వాటికి అభివ్యక్తముగా యివ్వబడినదైనప్పటికిని అట్టి నోటీసునకు బద్ధులై వుండనవసరము లేదు:

అయితే, అట్టి ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించి సమర్థ అధికారితా పరిధి కలిగిన న్యాయస్థానము నుండి ఏదేని డిక్రీ, ఉత్తర్వు, ధృవపత్రము లేదా ఇతర ప్రాధికారము బ్యాంకు లేదా ప్రభుత్వము సమక్షమున సమర్పించబడినపుడు అట్టి డిక్రీ, ఉత్తర్వు, ధృవపత్రము లేదా ఇతర ప్రాధికారమును బ్యాంకు లేదా ప్రభుత్వము తగురీతిగా పరిగణనలోనికి తీసుకోవలెను.

మైనరు లేదా మతి స్థిమితము లేని వ్యక్తికి చెందిన ప్రభుత్వ ప్రతిభూతులు.

10.(1) ఏదేని ప్రభుత్వ ప్రతిభూతిని ఒక మైనరు తరఫున కలిగివున్నప్పుడు, తత్సమయమున ప్రభుత్వ ప్రతిభూతిపై చెల్లించవలసియున్న బకాయి అసలు మొత్తము లేదా వడ్డీ అట్టి మైనరు యొక్క తండ్రికి లేదా తల్లికి చెల్లించవలెను మరియు తల్లిదండ్రు లిద్దరిలో ఎవరునూ జీవించియుండని యెడల లేదా తల్లిదండ్రులిద్దరూ జీవించియున్ననూ లేదా తల్లి లేక తండ్రి మాత్రమే జీవించి ఉండి, చర్య తీసుకొనుటకు అసమర్థులైనచో తత్సమయమున అమలులో వున్న ఏదేని ఇతర శాసనము క్రింద ఆ మైనరు యొక్క ఆస్తి సంరక్షణ హక్కును కలిగియున్న వ్యక్తికి చెల్లించవలెను.

(2) ఒక ప్రభుత్వ ప్రతిభూతి, మైనరుకు లేదా మతిస్థిమితము లేనటువంటి మరియు తన వ్యవహారములను నిర్వహించుటలో అసమర్థత కల్గిఉన్న వ్యక్తికి చెందివున్నపుడు, ఆ ప్రభుత్వ ప్రతిభూతికి చెల్లించవలసి వున్న అసలు విలువ యొక్క మొత్తము వెరశి ఒక లక్ష రూపాయలకు మించకుండా లేదా కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతముచేయునట్టి విధముగా ఒక కోటి రూపాయలకు మించనట్టి అధిక మొత్తమును, అట్టి మైనరు లేదా మతిస్థిమితము లేని వ్యక్తికి ప్రాతినిధ్యము వహించు వ్యక్తియందు ప్రభుత్వ ప్రతిభూతిని నిహితము చేయుటకు బ్యాంకు తాను సబబని భావించునట్టి ఉత్తర్వు చేయవచ్చును.

పరివర్తన, ఏకీకరణ, ఉపవిభజన, నవీకరణ, తీసివేయు లేదా పునస్సంఘటనపై నకలు ప్రతిభూతులు మరియు క్రొత్త ప్రతిభూతుల యొక్క జారీ.

11.(1) ప్రభుత్వ ప్రతిభూతి హక్కు కలిగిన వ్యక్తి సదరు ప్రతిభూతి పోయినదని, దొంగలించబడినదని, లేదా నాశము చేయబడినదని లేదా విరూపము చేయబడినదని లేదా వికృతం చేయబడినదని ఆరోపిస్తూ, బ్యాంకుకు దరఖాస్తు చేసిన యెడల, సదరు ప్రభుత్వ ప్రతిభూతి పోయినదని, దొంగలించబడినదని లేదా నాశనము చేయబడినదని లేదా విరూపము చేయబడినదని లేదా వికృతం చేయబడినదని తన సంతృప్తి మేరకు నిరూపణ జరిగిన మీదటను మరియు అట్టి షరతులకు అధ్యధీనమై విహితపరచబడునట్టి రుసుములు చెల్లించబడిన మీదట దరఖాస్తుదారుకు ప్రభుత్వ ప్రతిభూతి యొక్క నకలును జారీచేయుటకు బ్యాంకు ఉత్తర్వు చేయవచ్చును.

(2) ప్రభుత్వ ప్రతిభూతికి హక్కు కలిగిన వ్యక్తి దానిని మరొక ప్రరూపములోని ప్రభుత్వ ప్రతిభూతిగాను లేదా మరొక ఋణమునకు సంబంధించి జారీ చేయబడిన ప్రభుత్వ ప్రతిభూతిని పరివర్తన చేయమని లేదా ఇతర ప్రభుత్వ ప్రతిభూతుల వంటి వాటితో దానిని ఏకీకృతము చేయవలసినదని లేదా దానిని ఉప-విభజన చేయవలసినదని లేదా దానిని నవీకరించవలసినదని, తీసివేయవలసినదని లేదా పునస్సంఘటన చేయవలసినదని బ్యాంకుకు దరఖాస్తు చేసిన యెడల, బ్యాంకు విహితపరచబడునట్టి షరతులకు అధ్యధీనమై మరియు అట్టి రుసుములు చెల్లించిన మీదట సదరు ప్రభుత్వ ప్రతిభూతి రద్దు చేసి మరియు క్రొత్త ప్రభుత్వ ప్రతిభూతి లేదా ప్రభుత్వ ప్రతిభూతులను జారీచేయుటకై ఉత్తర్వు చేయవచ్చును.

**విశదీకరణ:-** ప్రభుత్వ ప్రతిభూతిని కలిగియున్న నిర్వాహకుని యొక్క దరఖాస్తుపై, నిర్దిష్టపరచబడునట్టి నిబంధనలు మరియు షరతులకు అధ్యధీనమై, వడ్డీ మరియు అసలు కొరకు ప్రతిభూతిని విడిగా తీసివేయవచ్చును లేదా పునస్సంఘటన చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వ ప్రతిభూతి యొక్క నకలు లేదా క్రొత్త ప్రభుత్వ ప్రతిభూతి జారీ చేయబడిన ఎవరేని వ్యక్తిని, 18వ పరిచ్ఛేదము నిమిత్తము ప్రభుత్వ ప్రతిభూతి హక్కుదారుగా బ్యాంకుచే గుర్తించబడినట్లుగా భావించవలెను మరియు అట్లు ప్రభుత్వ ప్రతిభూతి నకలు లేదా క్రొత్త ప్రభుత్వ ప్రతిభూతి జారీని పొందిన ఎవరేని వ్యక్తి, అట్టి వ్యక్తి మరియు ప్రభుత్వము మధ్య క్రొత్త కాంట్రాక్టు కుదుర్చుకున్నట్లు మరియు అటు పిమ్మట ఆతని ద్వారా వ్యక్తులందరూ హక్కుమూలమును పొందినట్లు భావించబడవలెను:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద క్రొత్త ప్రతిభూతి జారీ వలన, కొత్త ప్రతిభూతి యొక్క జారీ సమయములో వారి తరఫున న్యాయ సమ్మతముగా సృష్టించబడిన మరియు జీవనాధార భారము లేక ఇతర హితములు కలిగియున్న మూడవ పక్షకారుల హితములకు ఎటువంటి భంగము కలిగించదు.

వివాద సందర్భములో బ్యాంకుచే ప్రభుత్వ ప్రతిభూతి హక్కు మూలమును గురించిన సంక్షిప్త నిర్ధారణ.

12.(1) ప్రభుత్వ ప్రతిభూతికైన హక్కు మూలమును గురించి సందేహము గలదని బ్యాంకు అభిప్రాయపడినచో తన ప్రయోజనముల కొరకు చేయబడునట్టి వినియమముల ననుసరించి దానికి హక్కుదారైన వ్యక్తిగా భావించబడు వ్యక్తిని నిర్ధారించుకొనుటకు బ్యాంకు ఉపక్రమించవచ్చును.

(2) ఈ చట్టము క్రింద ఏదేని ఉత్తర్వు చేయుటకు అధికారమీయబడిన బ్యాంకు తనకు ఆవశ్యకమయిన మరియు తనకు సమర్పించవలసి యుండు ఎవరేని వ్యక్తి సాక్ష్యము నంతటిని లేదా అందులోని ఏదేని భాగమును రికార్డు చేయవలసిందని లేదా రికార్డు చేయించవలసిందని జిల్లా మేజిస్ట్రేటును కోరవచ్చును. ఆ విధముగా కోరబడిన జిల్లా మేజిస్ట్రేటు తాను స్వయంగా రికార్డు చేయవచ్చును లేక రాజ్య ప్రభుత్వము యొక్క సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ఈ విషయమై, అధికారమీయబడిన ఎవరేని ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటుకు సాక్ష్యమును రికార్డు చేయవలసినదిగా ఆదేశము ఈయవచ్చును మరియు దాని యొక్క ప్రతిని బ్యాంకుకు పంపవలసియుండును.

(3) ఈ చట్టము క్రింద నిహితమైన ఉత్తర్వు చేయు నిమిత్తము బ్యాంకు తనకు ఆవశ్యకమయిన సాక్ష్యమును స్వీకరించుటకు, ఎవరేని వ్యక్తి ఇచ్చు సాక్ష్యమును రికార్డు చేయుటకు లేదా అఫిడవిట్టుపై సాక్ష్యమును స్వీకరించుటకు తన అధికారులలో ఎవరేని ఒకరిని ఆదేశించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదమును పురస్కరించుకొని వ్యవహరించు మేజిస్ట్రేటు లేదా బ్యాంకు అధికారి తనచే పరీక్షించబడు ఎవరేని సాక్షిని ప్రమాణము చేయించి పరీక్షించవలెను.

ప్రభుత్వ ప్రతిభూతుల విషయములో వర్తించదగు శాసనము.

13. భారతదేశము వెలుపల ప్రభుత్వ ప్రతిభూతిపై చేయదగు చెల్లింపులకు ప్రభుత్వము వెసులుబాటు విషయంలో చేయదగు ఏర్పాట్లలో ఏమున్నప్పటికినీ, ప్రభుత్వ ప్రతిభూతిలకు సంబంధించిన వ్యక్తులందరి హక్కులు మరియు శాసనము ద్వారా ఈ చట్టముచే వ్యవహరించదగు ప్రశ్నలన్నింటికి సంబంధించి భారతదేశపు న్యాయస్థానములు నిర్ధారించవలసి వుండును.

నిహితమైన ఉత్తర్వు పెండింగులో వుండగా చెల్లింపులు వాయిదా వేయబడుట మరియు అంతరణల రిజిస్ట్రీకరణ.

14. ఎవరేని వ్యక్తియందు ప్రభుత్వ ప్రతిభూతిని నిహితము గావించేందుకుగాను ఈ చట్టము క్రింద బ్యాంకు ఉత్తర్వు చేయుటకు ఉద్దేశించుచున్న యెడల, నిహిత ఉత్తర్వు చేయబడునంత వరకు వడ్డీ లేదా ప్రభుత్వ ప్రతిభూతి పరిపక్వత విలువ (మెచ్యూరిటీ విలువ) చెల్లింపును తాత్కాలికముగా నిలిపివేయుటకు లేదా 7వ పరిచ్ఛేదము, 10వ పరిచ్ఛేదము, 11వ పరిచ్ఛేదము, లేదా 12వ పరిచ్ఛేదముల క్రింద ఏదేని ఉత్తర్వు చేయుటను వాయిదా వేయవచ్చును లేదా సందర్భానుసారము ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించిన ఏదేని అంతరణ రిజిస్ట్రీకరణను తాత్కాలికముగా నిలిపివేయ వచ్చును.

బాండులను కోరుటకు బ్యాంకుకు గల అధికారము.

15.(1) ఈ చట్టము క్రింద అధికారమీయబడిన బ్యాంకు ఏదేని ఉత్తర్వు చేయుటకు ముందు, విహితపరచబడునట్టి ప్రరూపములో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది హామీదారులతో కూడిన నష్టపూర్తి బాండును అమలుచేయవలసి ఉండునట్టి వ్యక్తికి లేదా ఉత్తర్వులోని విషయ వస్తువు యొక్క విలువకు రెండు రెట్లకు మించని సెక్యూరిటీని లేదా ఉప-పరిచ్ఛేదము (2)ను పురస్కరించుకొని సెక్యూరిటీ విలువను బ్యాంకుకు చెల్లించుటకు లేదా నష్టపూర్తి బాండును బ్యాంకుకు అప్పగించునట్టి ఎవరేని వ్యక్తిని కోరవచ్చును.

(2) ఏదేని అట్టి ఉత్తర్వు యొక్క విషయ వస్తువునకు సంబంధించిన క్లెయిమును కలిగిఉన్న న్యాయస్థానము, నష్టపూర్తి బాండు లేదా సెక్యూరిటీ సఫలుడైన క్లెయిముదారునికి అప్పగించవలసిందని ఉత్తర్వు చేయవచ్చును. అటు పిమ్మట సదరు క్లెయిమ్‌దారు నష్టపూర్తి బాండును అమలుచేయుటకు లేదా అట్టి క్లెయిము మేరకు సెక్యూరిటీ పైకమును రాబట్టుకొనుటకు హక్కుకలిగి ఉండును.

అధికారిక రాజ పత్రములో నోటీసుల ప్రచురణ.

16. ఈ చట్టము క్రింద బ్యాంకుచే ఇవ్వవలసి వుండు ఏదేని నోటీసు తపాలా ద్వారా అందచేయబడవలెను అయితే, అట్టి ప్రతి నోటీసును అధికారిక రాజపత్రములో లేదా ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వము లేక రాజ్యప్రభుత్వము ద్వారా జారీ చేయబడిన నోటీసుననుసరించి అధికారిక రాజపత్రములో లేదా రాజ్యములోని అధికారిక రాజపత్రములో బ్యాంకు ద్వారా ప్రచురించబడవలెను మరియు అట్లు ప్రచురింపబడిన మీదట అది ఉద్దేశించబడిన వారందరికి బట్వాడా చేయబడినట్లుగా భావించబడవలెను.

**విహిత ఉత్తర్వు యొక్క ప్రక్రియ మరియు పరిమితి.**

17.(1) 7వ పరిచ్ఛేదము, 10వ పరిచ్ఛేదము, 11వ పరిచ్ఛేదము లేదా 12వ పరిచ్ఛేదముల క్రింద తనయందు నిహితమైయుండునట్టి ఉత్తర్వు చేయునపుడు బ్యాంకు విహితపరచబడునట్టి ప్రక్రియననుసరించవలెను.

(2) ఈ చట్టము క్రింద బ్యాంకుచే చేయబడిన ఉత్తర్వు, తదుపరి ఉత్తర్వు పెండింగులో వుండగా ప్రభుత్వ ప్రతిభూతికి పూర్తి హక్కు మూలమును లేదా ప్రభుత్వ ప్రతిభూతిపై ప్రాప్తించిన మరియు ప్రాప్తించు హితమునకు మాత్రమే నిహితము చేసే పూర్తి హక్కు మూలమును ప్రదత్తము చేయవలెను.

**బ్యాంకు ద్వారా చేయబడిన ఉత్తర్వుల యొక్క శాసనిక ప్రభావము.**

18. ఒక వ్యక్తిని, ప్రభుత్వ ప్రతిభూతి యొక్క నిర్వాహకునిగా బ్యాంకు గుర్తించనపుడు మరియు ఈ చట్టము క్రింద బ్యాంకు ద్వారా ఎట్టి ఉత్తర్వు చేయబడనపుడు, ప్రభుత్వ ప్రతిభూతిని కలిగి ఉన్న వ్యక్తిగా బ్యాంకు గుర్తించిన వ్యక్తితో లేదా అట్టి ప్రతిభూతిలో హితమును క్లెయిము చేయు ఎవరేని వ్యక్తితో ప్రభుత్వము యొక్క లేదా బ్యాంకుతో గల సంబంధముపై అట్టి గుర్తింపు లేదా ఉత్తర్వు ఎట్టి ప్రభావము చూపనంత వరకు ఏదేని న్యాయ స్థానము ద్వారా ప్రశ్నగతము కారాదు మరియు బ్యాంకు ద్వారా అట్టి గుర్తింపు లేదా ఏదేని అట్టి ఉత్తర్వు, సెక్యూరిటీ పైకము మరియు అది అతని ఖాతాలో జమచేయబడుట అతనిక గల వ్యక్తిగత దాయిత్వముపై మాత్రమే ఆధారపడి ఉండవలెను అను నిబంధనకు లోబడి ఉండునట్లు న్యాయసమ్మతమైన యజమానికి హక్కుమూలమును కలుగజేయును.

**న్యాయస్థానపు ఉత్తర్వుపై ప్రొసీడింగుల నిలుపుదల.**

19. ఏదేని ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించి ఈ చట్టము క్రింద చేయుటకు అధికారము గలిగిన ఏదేని ఉత్తర్వును బ్యాంకు చేయదలచినపుడు, మరియు ఉత్తర్వు చేయుటకు ముందుగా భారతదేశములోని ఒక న్యాయస్థానము నుండి అట్టి ఉత్తర్వు, చేయుటను నిలుపుదలచేయు ఉత్తర్వు బ్యాంకుకు అందిన యెడల, అది-

(ఎ) న్యాయస్థానపు తదుపరి ఉత్తర్వులు స్వీకరించునంత వరకు దానిపై చెల్లింపని లేదా దానిపై ప్రాప్తించగల ఏదేని వడ్డీతోపాటు సదరు ప్రతిభూతిని నిలపి యుంచవలెను; లేదా

(బి) న్యాయస్థానము సమక్షమున ప్రొసీడింగుల పరిష్కారము పెండింగులో వుండగా రాజ్యములోని అట్టి న్యాయస్థానమునకు నియమించబడిన అధికారిక ధర్మకర్తలకు ప్రతిభూతి అంతరణ చేయవలసిందని న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవలెను.

విహిత ప్రొసీడింగులను బ్యాంకుచే రద్దు చేయబడుట.

20. ఈ చట్టము క్రింద ప్రభుత్వ ప్రతిభూతిని ఎవరేని వ్యక్తియందు నిహితము చేయుచూ బ్యాంకు ఉత్తర్వు చేయదలచినచో, దానిని చేయుటకు ముందు ఎప్పుడైననూ అందునిమిత్తము ఇదివరకే చేపట్టిన ఏవేని ప్రొసిడింగులను బ్యాంకు రద్దు చేయవచ్చును మరియు అట్టి రద్దు తరువాత, అట్టి సరిక్రొత్త ఉత్తర్వును చేయుటకు ఉపక్రమించవచ్చును.

ప్రభుత్వ ప్రతిభూతులపై వడ్డీకి సంబంధించి ఉన్మోచన.

21. ప్రభుత్వ ప్రతిభూతి నిబంధనల విషయములో అభివ్యక్తముగా అన్యథా నిబంధించబడిననే తప్ప, అట్టి ప్రతిభూతిపై రావలసియున్న మొత్తము చెల్లింపు కొరకు డిమాండు చేయదగియుండు అతిత్వరిత తేదీ ముగిసిన తరువాతి ఏదేని కాలావధి విషయములో అట్టి ప్రతిభూతిపై వడ్డీని క్లెయిము చేయుటకు ఏ వ్యక్తియు హక్కు కలిగి వుండడు.

వాహక బాండ్ల విషయములో ఉన్మోచన.

22. వాహక బాండు లేదా అట్టి బాండు యొక్క ఏదేని వడ్డీ కూపనుపై, అందులో పేర్కొనిన మొత్తము బకాయిపడిన తేదీన లేదా అటు తరువాత దానిని సమర్పించిన మీదట, అట్టి బాండు నిర్వాహకుడు లేదా కూపనుదారుకు, చెల్లింపు చేయుట నుండి భారతదేశములోని న్యాయస్థానము యొక్క ఉత్తర్వును ప్రభుత్వము నిరోధిస్తూ దానికి తామీలు చేయబడిననే తప్ప, చెల్లించిన మీదట ప్రభుత్వము మొత్తము దాయిత్వము నుండి ఉన్మోచన చేయబడవలెను.

వడ్డీ విషయములో ప్రభుత్వదాయిత్వపు కాలపరిమితి అవధి.

23.(1) ప్రభుత్వ ప్రతిభూతిపై చెల్లించవలసియున్న ఏదేని వడ్డీకి సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా ఎటువంటి స్వల్ప కాల పరిమితి అవధి నియతము చేయబడనప్పుడు వడ్డీ చెల్లింపు రూపములో బకాయివున్న తేదీ నుండి 6 సంవత్సరములు గడచిన మీదట ప్రభుత్వ దాయిత్వము పరిసమాప్తి అగును:

అయితే, ప్రతిభూతి హక్కుదారు ఆ విషయములో 6 సంవత్సరముల కాలావధి లోపల వారు క్లెయిములు చేయలేకపోయినచో ప్రభుత్వము దానిని సదుద్దేశ పూర్వకమైన క్లెయిముగా పరిగణిస్తూ సదరు 6 సంవత్సరముల కాలావధి గడచిన తరువాత కూడా వడ్డీ చెల్లింపునకు అనుమతింపవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికినీ, సదరు ఉప-పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన కాలావధి ముగిసిన తరువాత కూడా ఏఏ ప్రతిభూతుల విషయములలో ఏఏ పరిస్థితులలో మరియు ఏఏ నిబంధనలు మరియు షరతులకు అధ్యధీనమై వడ్డీని చెల్లించవచ్చునో బ్యాంకు ఆ ప్రతిభూతులను నిర్దిష్టపరచవచ్చును.

దస్తావేజుల తనిఖీ.

24. ప్రభుత్వ ప్రతిభూతులు లేదా ఏదేని ప్రభుత్వ ప్రతిభూతి విషయములో విహితపరచబడునట్టి పరిస్థితులు మరియు రీతి తప్ప మరియు అట్టి షరతులకు లోబడి, ప్రభుత్వము స్వాధీనము కలిగియున్న లేదా తన అభిరక్షణలో వున్న లేదా ప్రభుత్వము నందు వుంచిన లేదా దాని తరఫున నిర్వహించబడిన ఏదేని పుస్తకము, రిజిస్టరు లేదా ఇతర దస్తావేజును తనిఖీ చేయు లేదా ప్రభుత్వ ప్రతిభూతి నుండి సమాచారమును పొందుటకు ఏ వ్యక్తియు హక్కు కలిగివుండడు.

సాక్ష్యపు దస్తావేజులుగా మైక్రోఫిల్ములు, దస్తావేజుల ప్రతిరూప ప్రతులు, అయస్కాంతపు టేపులు, కంప్యూటరు ప్రింటౌట్లు.

25.(1) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ,-

(ఎ) దస్తావేజు యొక్క మైక్రోఫిల్ము లేదా అట్టి మైక్రోఫిల్ములో (పెద్దవిగా చేసి చూపబడిననూ లేదా లేకున్ననూ) పొందుపర్చబడి ఉన్న ప్రతిబింబము లేదా ప్రతిబింబముల పునరుత్పత్తి; లేదా

(బి) దస్తావేజుల ప్రతిరూప ప్రతి; లేదా

(సి) ఉప-పరిచ్ఛేదము (2)లో పేర్కొనబడిన షరతులు మరియు ఈ పరిచ్ఛేదము లోని ఇతర నిబంధనలు సదరు వివరణ మరియు ప్రసక్తిలోనున్న కంప్యూటరు విషయములో సంతృప్తికరముగా వున్న యెడల దస్తావేజులోని వివరణ మరియు కంప్యూటరు, అయస్కాంతపు టేపు లేదా యాంత్రిక లేదా ఎలక్ట్రానిక్ డేటాని తిరిగి తెచ్చుకొనే యంత్ర రచన సాధనం (ఇందు ఇకమీదట కంప్యూటరు ప్రింటౌట్ అని నిర్దేశించబడు) ద్వారా పొందిన ముద్రిత సామాగ్రి-

ఈ చట్టము మరియు దాని క్రింద చేయబడిన వినియమముల నిమిత్తము దస్తావేజుగా కూడా పరిగణించబడవలెను మరియు అసలు దస్తావేజులోని ఏదేని విషయములకు సాక్ష్యముగా లేక అందులో చెప్పబడిన ప్రత్యక్ష సాక్ష్యముగా ఉన్న ఏదేని సంగతి తదుపరి నిరూపణ లేక అసలు దస్తావేజు దాఖలు చేయకుండానే దానిలోని ప్రొసీడింగులు స్వీకారయోగ్యమగును.

(2) కంప్యూటరు ప్రింటౌటుకు సంబంధించి ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించ బడిన షరతులు ఈక్రింది విధముగా ఉండును, అవేవనగా:-

(ఎ) కంప్యూటరు వినియోగముపై శాసనిక నియంత్రణ కలిగిన వ్యక్తిచే ఆ కాలావధిలో ఏదేని కార్యకలాపాలను క్రమబద్ధముగా నిర్వహించి సమాచార మును క్రమపద్ధతిలో నిల్వచేయుటకు లేదా ప్రాసెస్ చేయు నిమిత్తము ఉపయోగించిన కంప్యూటరు నుండి పొందిన కంప్యూటరు ప్రింటౌటు సమచారము;

(బి) సదరు కార్యకలాపాలను సాధారణ సరళిలో నిర్వహించు సదరు సమయములో కంప్యూటరుకు క్రమబద్ధముగా సరఫరా చేయబడిన వివరణలోని సమాచారపు రకము లేదా అట్టి కల్గిఉన్న సమాచారము నుండి పొందిన రకము;

(సి) సదరు కాలావధి ముఖ్యభాగమంతటిలో కంప్యూటరు సక్రమముగా పని చేయుచున్నప్పుడు లేదా పనిచేయని యెడల లేదా అది సక్రమముగా పనిచేయని ఆ భాగపు కాలవధిలో దస్తావేజు సక్రమముగా దాఖలుచేయబడని యెడల లేదా అందలి సమాచారము నిర్దుష్టముగా లేనియెడల; మరియు

(డి) సదరు కార్యకలాపాల సాధారణ సరళిలో కంప్యూటరుకు సరఫరా చేయబడిన సమాచారము నుండి తిరిగి దాఖలు చేయబడిన లేదా పొందిన వివరణలోని సమాచారము.

(3) ఏదేని కాలావధిలో ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (ఎ)లో పేర్కొనిన విధంగా సదరు కాలావధిలో కంప్యూటర్ల ద్వారా క్రమబద్ధముగా నిర్వహించబడిన ఏవేని కార్యకలాపాల నిమిత్తము ఈ క్రింది విధముగా,-

(ఎ) ఆ కాలావధిలో పనిచేయుచున్న కంప్యూటర్ల సంయోజనము; లేదా

(బి) ఆ కాలావధిలో వివిధ కంప్యూటర్లు వరుస క్రమములో పనిచేసిన విధము; లేదా

(సి) ఆ కాలావధిలో వేరు వేరు సంయోజనములతో వరుస క్రమములో కంప్యూటర్లుతో పని చేసిన విధము; లేదా

(డి) ఏ క్రమములోనైననూ ఒకటి లేదా అంతకెక్కువ కంప్యూటర్లు మరియు ఒకటి లేదా అంతకెక్కువ సంయోజనముల కంప్యూటర్లతో వరుస క్రమములో ఏదేని ఇతర రీతిలో పనిచేసిన విధము. ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఆ కాలావధిలో అందునిమిత్తము వినియోగించిన కంప్యూటర్లన్నింటిని ఒకే ఒక కంప్యూటరుగా భావించుకొనవలెను మరియు ఈ పరిచ్ఛేదములో కంప్యూటరుకు సంబంధించిన నిర్దేశములన్నింటిని తదనుసారముగా అన్వయించుకొనవలెను.

(4) ఈ చట్టము మరియు దాని క్రింద చేయబడిన వినియమముల క్రింద ఏదేని ప్రొసీడింగులో ఒక ధృవపత్రము ఈ పరిచ్ఛేదము రీత్యా ఈ క్రింద ఏదేని విషయమునకు సంబంధించి సాక్ష్యముగా ఒక వివరణ యివ్వవలసి వచ్చినపుడు, అదిఏమనగా,-

(ఎ) దానిని దాఖలు పరిచిన రీతిని వివరించు మరియు వివరణను కలిగివున్న దస్తావేజును గుర్తించుట;

(బి) ఆ దస్తావేజు కంప్యూటరు ద్వారా సముచితముగా దాఖలు చేయబడినదని తెలియచేయు నిమిత్తము సదరు దస్తావేజును దాఖలుచేయుటలో ఉపకరించిన ఏదేని సాధనపు వివరములు సమకూర్చుట;

(సి) ఉప-పరిచ్ఛేదము (2)లో పేర్కొనబడిన షరతులకు సంబంధించిన ఏవేని విషయములతో వ్యవహరించునపుడు మరియు సుసంగతమగు సాధన నిర్వహణకు లేదా సుసంగతమగు కార్యకలాపాల మేనేజిమెంటు (వీటిలో ఏది సముచితమైనదో దానికి)కు సంబంధించి బ్యాంకులో బాధ్యతాయుత అధికారిక హోదాలోని వ్యక్తిచే సంతకము చేయబడవలెనని తాత్పర్యమగునపుడు-

ధ్రువపత్రములో పేర్కొనబడిన ఏదేని విషయమునకు సాక్ష్యముగా ఉండవలెను; మరియు ఈ ఉప-పరిచ్ఛేదము నిమిత్తము ఏదేని విషయము కొరకు దానిని తెలియజేయు వ్యక్తి తన సంపూర్ణ పరిజ్ఞానమంత మేరకు మరియు విశ్వసించునంత మేరకు అది తగినదిగా ఉండవలెను.

(5) ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) ఏదేని సముచిత ప్రరూపములో మరియు నేరుగా లేదా (మానవ జోక్యము తోను లేదా జోక్యము లేకుండాను) ఏదేని సముచిత పరికరము ద్వారా కంప్యూటరుకు సరఫరా చేయబడిన సమాచారమును తీసుకొనవలెను;

(బి) ఎవరేని అధికారి ద్వారా కార్యకలాపాల యొక్క సరళిలో కొనసాగించబడిన పుడు, ఆ కార్యకలాపాల సరళిలో కాకుండా ఇతర విధముగా కంప్యూటరు ద్వారా నిర్వహించబడిన కార్యకలాపాల నిమిత్తం నిల్వచేయబడిన లేదా ప్రాసెస్ చేయబడిన దృష్టితో సరఫరా చేసిన సమాచారాన్ని, ఆ కంప్యూటరుకు తగురీతిగా సరఫరా చేయబడినట్లుగా ఆ కార్యకలాపాల సరళిలోనే దానికి సరఫరా చేయబడినట్లుగా పరిగణించవలెను.

(సి) కంప్యూటరు ద్వారా నేరుగాగాని (మానవ జోక్యముతో గాని లేదా అట్టి జోక్యము లేకుండాగాని) లేదా సముచిత పరికరముతో కంప్యూటరు నుండి దాఖలుచేయుటకు దస్తావేజును తీసుకొనవలెను;

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంప్యూటరు" అనగా విద్యుత్ కణ సంబంధ, అయస్కాంతపు, లేదా నేత్ర సంబంధ ప్రేరణలను గణన చేయుట ద్వారా తార్కిక, అంకగణిత మరియు మేధోసంపత్తి కృత్యములను నెరవేర్చు ఏదేని విద్యుత్ కణసంబంధ (ఎలక్ట్రానిక్), అయస్కాంతపు (మేగ్నెటిక్), నేత్ర సంబంధ (ఆప్టికల్) లేదా ఇతర విధముగా అతివేగముగా డేటా ప్రాసెసింగ్ సాధనము (డివైస్) లేదా పద్ధతి అని అర్థము; మరియు కంప్యూటరు సిస్టమ్ లేదా కంప్యూటర్ నెట్ వర్క్ తో దానికి కలుప బడిన లేదా దానికి సంబంధించిన సాఫ్ట్ వేర్ లేదా సమాచార సౌకర్యముల నిమిత్తము ఇన్ పుట్, ఔట్ పుట్, ప్రాసెసింగ్, నిల్వ మొదలగునవి అన్నియు చేరియుండును.

(బి) "కంప్యూటర్ ప్రింట్ ఔట్" అను పదబంధములో బ్యాంకు లేదా ఏజెంట్ సాధారణవ్యవహార సరళిలో నిర్వహించబడు కంప్యూటరులో నిల్వచేయబడిన సమాచారము లేదా అట్టి సమాచారమును కాగితముపై ముద్రించినట్టి సమాచారము నుండి పొందిన సమాచారము మరియు ఇందులో ఆవర్జాలు, రోజువారీ పుస్తకములు, అకౌంటు పుస్తకములు మరియు ఇతర రికార్డులు చేరియుండును; మరియు

(సి) ఇతర సమాచారము నుండి పొందిన సమాచారమునకైన ఏదేని నిర్దేశము, గణన, సరిపోల్చుట లేదా ఏదేని ఇతర ప్రక్రియ ద్వారా దాని నుండి పొందిన నిర్దేశముగా వుండవలెను.

బ్యాంకు మరియు దాని అధికారులు పబ్లికు అధికారులుగా వుండుట. 1872లోని 1వది. 1908లోని 5వది.

26. భారత సాక్ష్య చట్టము, 1872లోని 124వ పరిచ్ఛేదము నిమిత్తము, పబ్లికు అధికారులచే లేదా అధికారిక హోదాలో వారిపై దావాలకు సంబంధించి సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క భాగము-IVలోని నిబంధనలు మరియు ఉత్తర్వు-V యొక్క 27వ నియమపు నిబంధనలు మరియు సదరు స్మృతి యొక్క ఉత్తర్వు-XXIలోని 52వ నియమము క్రింద అట్టి హోదాలో పనిచేయుచున్న బ్యాంకు మరియు బ్యాంకు యొక్క ఎవరేని అధికారి పబ్లికు అధికారిగా భావించబడవలెను.

అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా సౌకర్యమును దుర్వినియోగపరచుట.

27. 4వ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి ఎవరేని ప్రభుత్వ ప్రతిభూతి నిర్వాహకుని తరఫున బ్యాంకు ద్వారా అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా తెరువబడినపుడు మరియు,-

(ఎ) ఆ ఖాతా తెరువబడుటకైన షరతులు మరియు నిబంధనలకు అధ్యాధీనమై దానికి విరుద్ధముగా సదరు ఖాతా నిర్వహించబడుచున్నట్లు బ్యాంకు దృష్టికి వచ్చిన యెడల; లేదా

(బి) ప్రభుత్వ ప్రతిభూతి లేదా నిధులు చాలినంతగా లేనందున అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా అంతరణ ప్రరూపము తిరిగి వెనుకకు పంపబడినపుడు; లేదా

(సి) బ్యాంకింగ్ పద్ధతులకు విరుద్ధముగా లేదా సాధారణంగా ప్రభుత్వ ప్రతిభూతి నిర్వాహకుల హితములకు భంగకరమగు రీతిలో సదరు ఖాతా నిర్వహించబడుతున్నదని బ్యాంకు అభిప్రాయపడిన యెడల; లేదా

(డి) ఏదేని రీతిలో అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా దుర్వినియోగపరచబడు చున్నపుడు

వ్రాత పూర్వకమైన ఉత్తర్వు ద్వారా ఆకర్షించుకొనుటకు అవకాశమునిచ్చిన మీదట, అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా సౌకర్యముతో సహా బ్యాంకు తాను సబబని భావించినట్టి రీతిలో సదరు ఖాతాదారుడిని వర్తకము చేయుట నుండి తాత్కాలికముగా లేదా శాశ్వతముగా ప్రతిషేధించవచ్చును.

గిర్వి, తాకట్టు లేక ధారణాధికారము.

28.(1) విహితపరచబడునట్టి షరతులు మరియు నిబంధనలకు అధ్యధీనమై ప్రభుత్వ ప్రతిభూతి నిర్వాహకుడు అట్టి ప్రతిభూతికి సంబంధించి గిర్వి లేదా తాకట్టు లేదా ధారణాధికారమును కల్పించవచ్చును.

(2) ప్రభుత్వ ప్రతిభూతి నిర్వాహకుడి నుండి గిర్వి లేదా తాకట్టు లేదా ధారణాధికారము యొక్క నోటీసును అందుకొనిన మీదట అట్టి ప్రతిభూతికి సంబంధించిన ఖాతా నిర్వహించుచున్న బ్యాంకు లేదా ఎవరేని ఏజెంటు తన రికార్డులో అవసరమైన నమోదు చేయవలెను మరియు అట్టి నమోదు, గిర్వి, తాకట్టు లేదా సందర్భానుసారముగా ధారణాధికారము దానికి సాక్ష్యముగా వుండును.

సమాచారము కోరుటకు, తనిఖీ జరిపించుటకు మరియు ఆదేశములు జారీ చేయుటకు అధికారము.

29.(1) ఈ చట్టము నిమిత్తము బ్యాంకు, ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించి ఎవరేని ఏజెంటు లేదా సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాతో సహా అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాదారు నుండి తాను అవసరమని భావించునట్టి సమాచార మును ఎప్పుడైననూ కోరవచ్చును మరియు ఎవరేని ఏజెంటు లేదా సంఘటికుల అనుబంధ ఆవర్జా ఖాతాతో సహా అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాదారు యొక్క ఖాతాలను ఒకరు లేక అంతకంటే ఎక్కువమంది అధికారులు లేక ఇతర వ్యక్తులచే తనిఖీ లేదా పరిశీలనను జరిపించవచ్చును.

(2) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము బ్యాంకు ప్రభుత్వ ప్రతిభూతి విషయములో అట్లు చేయుట ఆవశ్యకమని తలచినచో ఈక్రింది విషయములలో,-

(i) సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాతో పాటు అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతా యొక్క ఖాతాదారులకు;

(ii) బాండు ఆవర్జా ఖాతాను నిర్వహించు ఏజెంట్లకు; మరియు

(iii) ప్రభుత్వ ప్రతిభూతులతో వ్యవహరించు ఎవరేని ఇతర వ్యక్తికి తాను సముచితమని భావించునట్టి ఆదేశములను జారీచేయవచ్చును.

ఉల్లంఘన మరియు శాస్తులు.

30.(1) ప్రభుత్వ ప్రతిభూతికైన ఏదేని హక్కు మూలమును తన కొరకు లేదా ఎవరేని ఇతర వ్యక్తి కొరకు పొందు ప్రయోజనం నిమిత్తము, ఈ చట్టము క్రింద ఏదేని ప్రాధికారము నకుచేయు లేక ఈ చట్టమునుసరించి చేపట్టబడిన ఏదేని విచారణ చేయబడిన ఏదేని దరఖాస్తులో తప్పుడుదని మరియు తనకు తప్పుడుదని తెలిసియున్ననూ లేక నిజమైనదని తాను నమ్మకుండానైననూ ఏదేని తప్పుడు వివరణను చేసిన ఎవరేని వ్యక్తి, ఆరు మాసముల వరకు విస్తరించగల కాలావధికి కారాగారవాసముతోను లేక జరిమానాతోను లేక రెండింటితోను శిక్షింపబడదగి యుండును.

(2) బ్యాంకు చేసిన ఫిర్యాదు పైననే తప్ప, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానము సంజ్ఞేయము చేయరాదు.

(3) బ్యాంకు, తాను సముచితమని భావించునట్టి ఏదేని ఇతర చర్యకు భంగము వాటిల్లకుండా ఆకర్షించుకొనుటకు సబబైన అవకాశము ఇచ్చిన మీదట, ఈ చట్టపు ఏవేని నిబంధనలను ఉల్లంఘించు లేదా ఈ చట్టము క్రింద జారీచేయబడిన వినియమము, అధిసూచన లేదా ఆదేశమును ఉల్లంఘించు లేదా సంఘటితుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాతోపాటుగా అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాను ప్రారంభించి, నిర్వహించేందుకు గల షరతులు మరియు నిబంధనలను అతిక్రమించు ఎవరేని వ్యక్తిపై ఐదు లక్షల రూపాయలకు మించని శాస్తిని బ్యాంకు విధించవచ్చును మరియు అట్టి ఉల్లంఘన కొనసాగుచున్నదైన యెడల, అది కొనసాగు చున్నపుడు మొదటి దినము తరువాత ప్రతిదినమునకు ఐదు వేల రూపాయల వరకు ఉండగల తదుపరి శాస్తిని విధించవచ్చును.

ప్రభుత్వ ప్రతిభూతులకు కొన్ని శాసనములు వర్తించకుండుట. 1944లోని 18వది.

31.(1) ఈ చట్టము మరియు ఈ చట్టము ద్వారా చేయబడిన నిబంధనలకైన అన్ని విషయములకు వర్తించు ప్రభుత్వ ప్రతిభూతులకు, పబ్లికు ఋణ చట్టము, 1944 వర్తించుట అంతముకావలెను.

(2) అట్టి అంతమగుటతో సంబంధము లేకుండా ఆ చట్టముచే లేదా దాని క్రింద ఒసగబడిన ఏదేని అధికారమును వినియోగిస్తూ చేయబడిన దేనికైననూ లేదా తీసుకొనిన ఏ చర్య కైననూ అన్ని ముఖ్య సమయములందు ఈ చట్టము అమలులో వున్నట్లుగా, ఈ చట్టముచే లేదా దానిక్రింద ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ చేయబడిన లేక తీసుకొనబడినట్లుగా భావించబడవలెను.

1996లోని 22వది

(3) నిక్షేప గ్రహీతల చట్టము, 1996 లేదా దానిక్రింద చేయబడిన వినియమము లలో ఏమున్నప్పటికినీ, నిక్షేపగ్రహీతల చట్టము, 1996 క్రింద ఏదేని నిక్షేపగ్రహీతచే ప్రభుత్వముతో లేదా సందర్భానుసారము బ్యాంకుతో తద్విరుద్ధముగా ఖరారు చేసుకొనిననే తప్ప, ఈ చట్టము క్రిందికి వచ్చు ప్రభుత్వ ప్రతిభూతులకు వర్తించును.

వినియమములు చేయుటకు అధికారము.

32.(1) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము, బ్యాంకు కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా వినియమము లను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైఅధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండానూ, ఈ క్రింది అన్నీ లేదా వాటిలో ఏవేని విషయముల కొరకు అట్టి వినియమములను నిబంధించవచ్చును, అవేవనగా,-

(ఎ) 3వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడు ప్రభుత్వ ప్రతిభూతులకు అధ్యధీనమైన ప్రరూపము మరియు నిబంధనలు మరియు షరతులు;

(బి) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సంఘటికుల అనుబంధ సాధారణ ఆవర్జా ఖాతాతో పాటు అనుబంధ సాధారణ ఆవర్జాఖాతా మరియు బాండు ఆవర్జాఖాతాను బ్యాంకుచే ప్రారంభించబడి మరియు నిర్వహించ బడుటకై ఫీజు వసూలు చేయుటకైన ప్రరూపము;

(సి) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రభుత్వ ప్రతిభూతులు అంతరణ చేయబడు ప్రరూపము మరియు రీతి, మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద వ్రాయుటకు అసమర్థుడైన వ్యక్తి తరఫున ఏదేని ప్రభుత్వ ప్రతిభూతికి సంబంధించిన ఏదేని దస్తావేజు లేదా ప్రామిసరీ నోటుపై ఏదేని పృష్ఠాంకనము చేయవలసిన రీతి;

(డి) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద మరణించిన ఏకైక నిర్వాహకుడు లేదా మరణించిన అందరి సమిష్టి నిర్వాహకదారుల ప్రభుత్వ ప్రతిభూతి హక్కు మూలమును గుర్తించేందుకు సమర్పించవలసి యుండు దస్తావేజులు మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రభుత్వ ప్రతిభూతి హక్కు మూలమును బ్యాంకు గుర్తించే రీతి మరియు అథ్యధీనమై వుండవలసిన షరతులు;

(ఇ) నామనిర్దేశము చేయబడు, మార్పు చేయబడు లేదా రద్దుచేయబడు ప్రరూపము మరియు రీతి మరియు 9వ పరిచ్ఛేదము క్రింద నామనిర్దేశితుని మైనరుగా ఉండు కాలావధిలో ప్రభుత్వ ప్రతిభూతి యొక్క నిర్వాహకదారు లేదా సమిష్టి నిర్వాహకుదారులు మరణించిన సందర్భములో ప్రభుత్వ ప్రతిభూతిని ఎవరేని వ్యక్తి యందు నిహితము చేయు నిమిత్తము అతనిని నియమించు రీతి;

(ఎఫ్) 11వ పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వ ప్రతిభూతుల నకలు ప్రతులను జారీ చేయుటకు వర్తించు షరతులు మరియు అందు నిమిత్తము చెల్లించవలసి యున్న రుసుములు;

(జి) 12వ పరిచ్ఛేదము క్రింద బ్యాంకు ప్రభుత్వ ప్రతిభూతి హక్కు మూలమును నిర్ధారించు రీతి;

(హెచ్) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద బాండు యొక్క ప్రరూపము;

(ఐ) 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన నిహిత ఉత్తర్వు చేయు ప్రక్రియ;

(జె) ప్రభుత్వ ప్రతిభూతులు, పుస్తకములు, రిజిస్టర్లు మరియు ఇతర దస్తావేజులను 24వ పరిచ్ఛేదము క్రింద తనిఖీ చేయుటకు మరియు అధ్యదీనమైయుండు షరతులు లేక వాటినుండి సమాచారమును సమర్పించవలసియుండుటకు అనుమతించదగు పరిస్థితులు మరియు రీతి;

(కె) 28వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద గిర్వి లేదా తాకట్టు లేదా ధారణాధికారము కల్పించుటకు అధ్యధీనమై యుండు షరతులు మరియు నిబంధనలు.

(3) ఈ చట్టము క్రింద బ్యాంకుచే చేయబడిన ప్రతి వినియమమును అది చేయబడిన పిమ్మట, వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో అది అధివేశనములోనున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధికి ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలోగాని చేరివుండవచ్చును మరియు అట్లు దానిని ఉంచిన అధివేశనముగాని దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియులోపల ఉభయ సదనములు ఆ వినియమములో ఏదేని మార్పుచేయ వలెనని అంగీకరించిన లేక ఆ వినియమమును చేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ వినియమమును అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారము ప్రభావశూన్యమగును. అయినప్పటికినీ, ఆ వినియ మమునందలి ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ వినియమము క్రింద అంతకుపూర్వము చేయబడిన ఏదేని శాసనమాన్యతకైననూ భంగము కలిగించదు.

జమ్ము మరియు కాశ్మీరులో అమలులో లేని శాసనములకు నిర్దేశములను అన్వయించుకొనుట..

33. జమ్ము మరియు కాశ్మీరు రాజ్యములో అమలులో లేని శాసనమునకు ఈ చట్టములోని ఏదేని నిర్దేశమును ఆ రాజ్యములో అమలులోవున్న ఏదేని తత్సమానమైన శాసనమునకు గల నిర్దేశముతో సహా అవసరమైనపుడెల్లను అన్వయించుకొనవలెను.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

34.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఉత్పన్నమైన యెడల, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని విధముగా కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా ఆ ఇబ్బందిని తొలగించవచ్చును:

అయితే, ఈ చట్టపు ప్రారంభము నుండి 2 సంవత్సరముల కాలావధి ముగిసిన మీదట అట్టి ఉత్తర్వు దేనిని చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వును అది చేయబడిన తర్వాత వెనువెంటనే పార్లమెంటు యొక్క ప్రతిసదనము సమక్షమున ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 1920లోని 10వది

35.(1) భారత ప్రతిభూతుల చట్టము, 1920 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) ఈ చట్టము క్రింద లేదా దాని ద్వారా ఒసగబడిన ఏదేని అధికార నిర్వహణలో చేసిన దేనికైననూ లేదా తీసుకున్న ఏ చర్యకైననూ అట్టి రద్దుతో నిమిత్తము లేకుండా ఈ చట్టము క్రింద లేదా దాని ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించునపుడు అమలులో వున్న తేదీన చేయబడినట్లుగా లేదా తీసుకొనబడినట్లుగా భావించబడవలెను.